రోడ్డు విస్తరణ పనులకు ప్రజలు సహకరించాలి

● మోత్కూరు మున్సిపల్ చైర్ పర్సన్ కవితాలక్ష్మీనర్సింహారెడ్డి

మోత్కూరు: డ్రైనేజి నిర్మాణంలో మట్టి పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్

మోత్కూరు, సెప్టెంబర్14: మోత్కూరు పట్టణంలో ప్రధాన రోడ్డు విస్తరణ,సైడ్ డ్రైనేజి పనుల నిర్మాణానికి ప్రజలు సహకరించాలని మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం కవితాలక్ష్మీనర్సింహారెడ్డి కోరారు.పట్టణంలోని ప్రధాన రోడ్డు విస్తరణ, సైడ్ డ్రైనేజి నిర్మాణ పనులను శనివారం మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్‌తో కలిసి పరిశీలించారు. డివైడర్‌కు ఇరువైపులా ఉన్న ఇళ్లను 40 ఫీట్ల వరకు తొలగించుకోవాలన్నారు. అలాగే డ్రైనేజీ పనులు జరుగుతున్నందున ఇళ్ల ఎదుట తాత్కాలికంగా ఏర్పాటు చేసుకున్న మెట్లు, ర్యాంపులు కూడా తొలగించుకోవాలని సూచించారు. ప్రధాన రోడ్డులోని రెండు చోట్ల నిర్మాణం చేయనున్న కల్వర్టులను పరిశీలించారు. కార్యక్రమంలోవైస్ చైర్మన్ బొల్లేపల్లి వెంకటయ్య, మున్సిపల్ ఇంజినీర్ శ్రవణ్, సిబ్బంది హన్మకొండ నర్సంహచారి, నాగరాజు, బీను వెంకటయ్య పాల్గొన్నారు.

అధిక ఫీజు వసూళ్లను నిరసిస్తూ ఆందోళన

పాఠశాల ఎదుట ఆందోళన చేస్తున్న బీజేవైఎం నాయకులు

చౌటుప్పల్, సెప్టెంబర్ 14 : అధిక ఫీజులు వసూలు, విద్యార్థులకు మత్తు పదార్థాలను అలవాటు చేస్తున్న అన్న మెమోరియల్ స్కూల్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బీజేవైఎం ఆధ్వర్యంలో శనివారం పాఠశాల ఎదుట ఆందోళనకు దిగారు. స్కూల్ యజమాన్యం అధిక ఫీజుల వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను ఇబ్బందులు గురిచేస్తుందని ఆరోపించారు. అంతేకాకుండా పాఠశాలలో కొందరు విద్యార్థులు పాఠశాలకు మత్తు పదార్థాలు తెచ్చి మరి కొందరి విద్యార్థులను చెడు వ్యసనాలకు బానిసలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఈ విషయంపై ఓ విద్యార్థి తండ్రి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు కూడా చేసినట్లు వివరించారు. ఘటన స్థలానికి పోలీసులు చేరుకొని వారికి సర్ది చెప్పడంతో ఆందోళన విరమించారు. ఆందోలన దిండు భాస్కర్ గౌడ్, పబ్బు వంశీగౌడ్, మునగాల రాజశేఖర్ రెడ్డి, బాతరాజు వెంకటేశ్, వినయ్‌రెడ్డి, నరేశ్, శరత్ పాల్గొన్నారు.

కనుల పండువగా వేంకటేశ్వర గిరి ప్రదక్షిణ

గిరిప్రదక్షిణలో పాల్గొన్న శ్రీరామభక్త భజన మండలి సభ్యులు

భువనగిరి కలెక్టరేట్, సెప్టెంబర్ 14 : మండలంలోని రాయగిరి శ్రీరామభక్త శ్రీ పద్మావతి అలిమేంగ సమేత స్వయంభూ వేంకటేశ్వరస్వామి ఆలయంలో గిరిప్రదక్షిణ కనుల పండువగా సాగింది. భజన మండలి ఆధ్వర్యంలో శనివారం తెల్లవారుజామున 5.30 గంటలకు యాదగిరిగుట్ట కమాన్ వద్ద నుంచి భక్తులు భజనలు, కోలాటం, స్వామివారి నామజపాలతో కీర్తనలు చేస్తూ వేంకటేశ్వరస్వామి కొండ చుట్టూ ప్రదక్షిణ నిర్వహించారు. ఆనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్ర మంలో సభ్యులు సామల శ్రీరాములు, పెద్దగాని శ్రీనివాస్, గడ్డమీది చంద్రయ్యగౌడ్, భువనగిరి భిక్షపతి, ముద్దం కమలాకర్, అంకర్ల సంజీవ, మల్లేశ్, భాస్కర్, విరూపాక్షప్ప, శ్రీనివాస్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పూర్ణగిరిలో అన్నదానం

అన్నదానంలో పాల్గొన్న భక్తులు

భువనగిరి కలెక్టరేట్, సెప్టెంబర్ 14 : మండలంలోని నమాత్‌పల్లిలో స్వయంభూ శ్రీ పూర్ణగిరి సుదర్శన లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శనివారం గౌసనగర్ గ్రామానికి చెందిన నల్లమాసు కుమార్‌గౌడ్ అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాసనకులు బత్తిని రాములుగౌడ్,ఆలయ పూజారి పవన్‌కుమార్‌శర్మ, మాద నరేశ్ గౌడ్, చిర్కా సుదర్శన్‌రెడ్డి, నల్లమాసు దానయ్య గౌడ్, బెల్లంకొండ ఉపేందర్ భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్యారారం అంగన్‌వాడీలో హెల్త్ మేళా

బొమ్మలరామారం :ప్యారారంలో ర్యాలీ నిర్వహిస్తున్న మహిళలు, వైద్య సిబ్బంది

బొమ్మలరామారం,సెప్టెంబర్ 14 : పోషకాహార వారోత్సవాల్లో మండలంలోని ప్యారారం గ్రామ అంగన్ వాడీ సెంటర్‌లో శనివారం హెల్త్ మేళాను నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలు ,మహిళలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. అనంతరం ఆరోగ్య మేళా ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ బి.గోవిందమ్మ ఆయాలు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

కేంద్రీయ విద్యాలయంలో ఎన్నికలు

ఎన్నికల్లో భాగంగా ఓటు వేస్తున్న విద్యార్థులు

భువనగిరి అర్బన్, సెప్టెంబర్ 14 : పట్టణ పరిధిలోని కేంద్రీయ విద్యాలయంలో విద్యార్థులకు శనివారం విద్యార్థులకు ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో హెడ్‌బాయ్, హెడ్ గర్ల్, డిప్యూటీ హెడ్ బాయ్, డిప్యూటీ హెడ్ గర్ల్‌లకు ఎన్నికలు నిర్వహించగా విద్యార్థులు ఆయా పదవులకు పోటీల్లో ఉన్నారు. అనంతరం ఉపాధ్యాయులు ఎన్నికల ఫలితాలను విడుదల చేశారు. ఈ ఫలితాల్లో హెడ్ బాయ్‌గా ప్రఫుల్‌రెడ్డి, ప్రేమ్ రాజ్, హెడ్‌గర్ల్‌గా సహస్ర, హర్షిత, డిప్యూటీ హెడ్‌బాయ్‌గా శివసాయి, రమణ, శ్రీకర్, డిప్యూటీ హెడ్ గర్ల్‌గా శ్రీనిధి, నేహా విద్యార్థులు పాల్గొన్నారు. ఎన్నికల అధికారులుగా ఉపాధ్యాయులు వ్యవహరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్.చంద్రమౌళి మాట్లాడుతూ విద్యార్థులలో నాయకత్వ లక్షణాలను పెంపొందించడమే కాకుండా, ఎన్నికల ప్రక్రియపై అవగాహన పెంచడానికి ఈ కార్యక్రమం ఎంతో ముఖ్యమని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

సీపీఎం సీనియర్ నాయకుడు రాజిరెడ్డి మృతి

భూదాన్‌పోచంపల్లి, సెప్టెంబర్ 14 : మండలంలోని దోతిగూడెం గ్రామానికి చెందిన సీపీఎం మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి తండ్రి రాజిరెడ్డి (80) శనివారం మృతి చెందారు. ఆయన మృతదేహంపై పలువురు నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నరసింహ, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి, గూడూరు అంజిరెడ్డి పాల్గొన్నారు.

లక్ష్మీనరసింహుడికి లక్ష పుష్పార్చన

స్వామివారికి పుష్పార్చన చేస్తున్న ఉప ప్రధానార్చకుడు మాధవాచార్యులు

యాదగిరిగుట్ట, సెప్టెంబర్ 14: యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామివారి ఆలయంలో ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని లక్ష పుష్పార్చన శాస్త్రోక్తంగా నిర్వహించారు. శనివారం స్వామి, అమ్మవార్ల సహస్రనామ పఠనాలతో అర్చక బృందం, వేద పండితులు వివిధ రకాల పూలతో లక్ష పుష్పార్చన పూజలు నిర్వహించారు. స్వయంభూ ప్రధానాలయ ముఖ మండపంలో ఉత్సవమూర్తులను పట్టు వస్త్రాలతో అలంకరించి ప్రత్యేక వేదిక పై వివిధ రకాల పూలతో లక్షపుష్పార్చన పూజలను పాంచరాత్రగమశాస్త్ర ప్రకారం అర్చకులు రెండు గంటల పాటు కొనసాగించారు. స్వామి, అమ్మవార్ల నిత్య తిరుకల్యాణోత్సవం అత్యంత వైభవంగా సాగింది. ప్రధానాలయ మొదటి ప్రాకార మండపంలో సుదర్శన నారసింహ హోమం జరిపిన అర్చకులు ఉత్సవ మూర్తులను ద్వివ మనోహరంగా అలంకరించి కల్యాణోత్సవసేవను జరిపారు. కల్యాణ మండపంలో స్వామి, అమ్మవార్లను వెంచేపు చేసి కల్యాణతంతును చేపట్టారు. తెల్లవారు జామునే అర్చకులు సుప్రభాతంతో స్వయంభూ నరసింహస్వామివారిని మేల్కొలిపారు. అనంతరం తిరువారాధన జరిపి, ఉదయం ఆరగింపు చేపట్టారు. ప్రధానాలయంలో స్వామి, అమ్మవార్లకు నిజాభిషేకం జరిపారు. ప్రధానాలయ ముఖ మండపంలో ఉత్సవమూర్తుల పాదాల వద్ద 108 బంగారు పుష్పాల ఉంచి అష్టోత్తర నామాలు పఠిస్తూ అర్చించారు. సాయంత్రం వేళలో శ్రీస్వామివారికి తిరువీధిసేవ, దర్బార్‌సేవ వైభవంగా చేపట్టారు. రాత్రి వేళలో శ్రీస్వామివారి తిరువారాధన చేపట్టి, స్వామివారికి తులసి సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమార్చన, ఆంజనేయ స్వామివారికి సహస్రనామార్చన జరిపారు. పాతగుట్ట స్వామివారికి నిత్యారాధనలు వైభవంగా చేపట్టారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు దర్శనాలు కొనసాగాయి. సెలవుదినం కావడంతో స్వామివారి దర్శించుకునేందుకు భక్తులు తరలివచ్చారు. దీంతో ఆలయ ప్రాంగణం సందడిగా మారింది. సుమారు 16 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. అన్ని విభాగాలను కలుపుకుని స్వామివారి ఖాజానకు రూ. 28,56,662 ఆదాయం సమకూరిందని ఆలయ అనువంశిక ధర్మకర్త బి. నరసింహమూర్తి, ఈఓ భాస్కర్ రావు తెలిపారు.

బ్యాంక్ ఫెడరేషన్ కమిటీ డైరెక్టర్‌గా రమేశ్

తడక రమేశ్

భూదాన్‌పోచంపల్లి, సెప్టెంబర్ 14 : పోచంపల్లి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేశ్ ఫెడరేషన్ కమిటీలో డైరెక్టర్‌గా నియామకమయ్యారు. ఈ మేరకు సంఘం రాష్ట్ర చైర్మన్ వేంరెడ్డి నర్సింహారెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రంలో 49 కో-ఆపరేటివ్ బ్యాంకులు ఉండగా బ్యాంకుల తరపున ఆరుగురికి, టెక్నికల్ తరపున ఐదు మందికి పదవులు దక్కాయి. కో ఆప్టిడ్ డైరెక్టర్‌గా తడక రమేశ్ నియామకం పట్ల పలువురు ప్రజా ప్రతినిధులు వ్యాపారవేత్తలు, బ్యాంకు ఖాతాదారులు వాటాదారులు అభినందనలు తెలిపారు.

వ్యక్తి అదృశ్యం

అంబటి చిన్నస్వాములు

భువనగిరి కలెక్టరేట్, సెప్టెంబర్ 14 : పట్టణ పరిధిలోని రాయగిరికి చెందిన వ్యక్తి కొద్ది రోజులుగా కనిపించడం లేదు. రూరల్ ఎస్ఐ సంతోష్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం నంద్యాల జిల్లాపగిడాల గ్రామానికి చెందిన అంబటి చిన్నస్వాములు డ్రైవర్ జీవనం సాగిస్తూ కొన్నేండ్లుగా రాయగిరిలో కుటుంబ సభ్యులతో నివాసము ంటున్నాడు. ఈనెల 8ఆదివారం డ్యూటీకి వెళ్తున్నానని ఇంట్లో చెప్పి వెళ్లి తిరిగిరాలేదు. ఫోన్ చేస్తే స్విచ్ ఆఫ్ వస్తుందని తెలిపారు. చిన్నస్వాములు భార్య మున్నీ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

విద్యుదాఘాతంతో ఆవు మృతి

వలిగొండ, సెప్టెంబర్14: మండలంలోని సుంకిశాల గ్రామానికి చెందిన మంగ శ్రీను వ్యవసాయ క్షేత్రంలో ఆవు మేత మేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు శనివారం మృతి చెందింది. ఆవు విలువ సుమారు రూ. లక్ష వరకు ఉంటుందని యజమాని మంగ శ్రీను తెలిపారు. రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఆర్థిక సాయం

రామన్నపేట, సెప్టెంబర్14: మండలంలోని బోగారం గ్రామానికి చెందిన చేనేత కార్మికుడు జెల్ల ప్రకాశ్ అనారోగ్యంతో మృతి చెందాడు. కాంగ్రెస్ నాయకుడు కూనూరు సాయికుమార్ గౌడ్ శనివారం మృత దేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు రూ.10వేల అందజేశారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

వలిగొండ, సెప్టెంబర్ 14: ఈనెల 12న గడ్డిమందు తాగి ఆత్మహత్యకు యత్నించిన మండలంలోని పులిగిల్ల గ్రామానికి చెందిన రూపని సత్తయ్య(56) శనివారం చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. గ్రామానికి చెందిన సత్తయ్య(56)శ్రీ రామ్ ఫైనాన్స్ వద్ద లోన్ తీసుకొని హార్వెస్టర్ కొనుగోలు చేశాడు. అయితే కొంత కాలంగా ఈఎంఐ(వాయిదా కిస్తులు)లు చెల్లించకపోవడంతో ఫైనాన్స్ వారు హార్వెస్టర్‌ను లాక్కెళ్లారు. దాంతో మనస్తాపంతో జీవితంపై విరక్తి చెంది ఈ నెల 12న గడ్డి మందుతాగి ఆత్మహత్యకు ప్రయత్నించాడు. కుటుంబ సభ్యులు చికిత్స కోసం హైదరాబాద్‌లోని నిమ్స్‌కు తరలించగాచికిత్స పొందుతూ మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ యుగేంధర్ తెలిపారు.

ముసాయిదా ఓటర్ల జాబితా ప్రదర్శన

భూదాన్‌పోచంపల్లి, సెప్టెంబర్ 14 : మండలంలోని పలు గ్రామపంచాయతీ వార్డుల వారి ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రదర్శించినట్టు ఎంపీడీఓ రాపర్తి భాస్కర్‌గౌడ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ముసాయిదా ఓటర్ల జాబితాపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈనెల 21న లిఖితపూర్వకంగా తెలపాలని పేర్కొన్నారు. ఈనెల 19న ఉదయం 11 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో అఖిల పక్షం నాయకుల సమావేశం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

సత్తయ్య కుటుంబానికి అండగా ఉంటాం

● మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

యాదగిరిగుట్ట, సెప్టెంబర్ 14 :మండలంలోని బాహుపేట గ్రామానికి చెందిన కురుమ సంఘం అధ్యక్షుడు మచ్చ సత్తయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి శనివారం సత్తయ్య మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సత్తయ్య కుటుంబానికి అన్నివిధాలుగా అండగా నిలుస్తామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య, పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మిడి రామిరెడ్డి, బీఆర్ఎస్ బీసీ విభాగం మండలాధ్యక్షుడు కవిడే మహేందర్, నాయకులు మిట్ట వెంకటయ్య, కుండే క్రాంతి, శ్రీశైలం, జగం యాదగిరి పాల్గొన్నారు.

విద్యార్థులు నాయకత్వ బాధ్యతను నిర్వర్తించాలి

● కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నిరూపమ

కార్యక్రమంలో పాల్గొన్న ప్రిన్సిపాల్ నిరూపమ, విద్యార్థినులు

బీబీనగర్, సెప్టెంబర్ 14 : విద్యార్థులు నాయకులుగా వారికి ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నిరూపమ అన్నారు. మండలంలోని రాఘవాపురం సాంఘిక సంక్షేమ సైనిక శిక్షణ మహిళా డిగ్రీ కళాశాలలో ఇన్వెస్టిటివ్ సెరిమోనిని నిర్వహించారు. 38 మంది మహిళా క్యాడెట్స్‌కు కళాశాలలోని డార్మిటరీ, మెస్, క్రీడా విభాగాల్లో లీడర్‌గా బాధ్యతలను ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్యాడెట్స్ అందరిని అభినందిస్తూ ఇచ్చిన హోదాలు, బాధ్యతలను సద్వినియోగం చేసుకుని కళాశాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రూప, శ్రీలత, విద్యార్థినులు పాల్గొన్నారు.

సాయుధ పోరాట వారోత్సవాలను విజయవంతం చేయాలి : సీపీఐ

ఆత్మకూరు(ఎం) సమావేశంలో మాట్లాడుతున్న ముత్యాలు

ఆత్మకూరు(ఎం),సెప్టెంబర్14 : ఈనెల 11న ప్రారంభమై 17న ముగియనున్న సాయుధ పోరాట వారోత్సవాలను విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా నాయకుడు ఉప్పల ముత్యాలు అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మండలంలోని అన్ని గ్రామాల్లో తెలంగాణ సాయుధ పోరాట వీలిన దినోత్సవం సందర్భంగా ఈనెల 17 వరకు గ్రామ గ్రామానా ఎర్ర జెండాలను ఎగురవేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి మారుపాక వెంకటేశ్, నాయకులు లింగారెడ్డి, లాల్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, పురుషోత్తం, నర్సింహ పాల్గొన్నారు.

గురుకుల పాఠశాల పేరెంట్స్ కమిటీ

ఆలేరు టౌన్, సెప్టెంబర్ 14: ఆలేరులోని సోషల్ వెల్ఫేర్ గురుకుల బాలికల పాఠశాలలో పాఠశాల,జూనియర్ కళాశాల పేరెంట్స్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటి అధ్యక్షుడిగా కొలనుపాకకు చెందిన, మాజీ సర్పంచ్ మోత్కూరి ఐలయ్య, ప్రధాన కార్యదర్శిగా మందుల సోమన్న, ఉపాధ్యక్షురాలిగా తుడం వనజ, సభ్యులుగా వెంకమ్మ, నీరజ, రాములు, సుదర్శన్, నర్సింగ్ రావు, భాగ్యలక్ష్మి ఎన్నికయ్యారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలను స్వచ్ఛంద సంస్థలు, కొంతమంది దాతల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారమయ్యేలా కృషి చేస్తామని మోత్కూరి ఐలయ్య చెప్పారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

చౌటుప్పల్, సెప్టెంబర్ 14 : మండలకేంద్రంలోని వలిగొండ క్రాస్ రోడ్డు వద్ద శనివారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. లింగోజిగూడెం గ్రామానికి చెందిన బైరం వెంకన్న(23) పట్టణంలో జరిగిన వినాయకుడు నిమజ్జనం వేడుకల్లో పాల్గొన్నాడు. అనంతరం బైక్‌పై ఇంటికి వెళ్తుండగా అతివేగంగా వచ్చిన కారు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో వెంకన్నకు తీవ్ర గాయాలు కావడంతో హైదరాబాద్ దవాఖానకు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎస్ఐ యాదగిరి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు 'ఆదర్శ' విద్యార్థులు

సుశాంత్‌కుమార్, సిరిచందన

తుర్కపల్లి,సెప్టెంబర్14 : రాష్ట్రస్థాయి అండర్-14 విభాగం ఖోఖో పోటీలకు మండలంలోని రాంపురం ఆదర్శ పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ మధుప్రకాశ్ శనివారం తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాస్థాయి సబ్ జూనియర్ ఖోఖో బాలబాలికల జట్లు ఎంపిక దామరచర్లలో జరిగాయి. ఈ పోటీల్లో పాఠశాలకు చెందిన విద్యార్థులు కూకుంట్ల సిరిచందన, సుశాంత్ కుమార్ ప్రతిభ కనబర్చడంతో ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఈనెల 15వరకు హైదరాబాద్ మౌలాలి హౌసింగ్ బోర్డు గ్రౌండ్‌లో జరిగే పోటీల్లో విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు. ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్‌తో పాటు పీడీ రమేశ్‌రెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు.

భువనగిరి అర్బన్ : కొవ్వొత్తుల ప్రదర్శనలో పాల్గొన్న వివిధ పార్టీల నాయకులు, జిట్టా అభిమానులు

జిట్టా బాలకృష్ణారెడ్డికి ఘన నివాళి

● భువనగిరి, భూదాన్‌పోచంపల్లి మండలాల్లో కొవ్వొత్తులతో భారీ ర్యాలీ

భూదాన్‌పోచంపల్లి, సెప్టెంబర్ 14 : దివంగత జిట్టా బాలకృష్ణారెడ్డి ఆత్మ శాంతి చేకూరని మండలంలోని గోస్‌కొండ, భూదాన్‌పోచంపల్లిలో కొవ్వొత్తుల ర్యాలీ శనివారం నిర్వహించారు. స్థానిక నేతాజీ రాస్తా నుంచి అంబేద్కర్ రాస్తా వరకు ర్యాలీ కొనసాగింది. కార్యక్రమంలో జిట్టా అభిమానులు కొమ్ము భానుచందర్, మైసగోని వెంకటేశం, బాలం రామకృష్ణ, చేరాల నిఖిల్, నరేందర్‌రెడ్డి, యాదిరెడ్డి, లింగస్వామి, సతీశ్, సుధాకర్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు వాకిట బాల్‌రెడ్డి, నాయకులు మునుకుంట్ల నరేశ్, గుర్రం శ్రీధర్‌రెడ్డి,దేవేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

భువనగిరిలో..

భువనగిరి అర్బన్ : భువనగిరి పట్టణంలోని సాయిబాబా ఆలయం నుంచి పట్టణంలోని అమరవీరుల స్థూపం వరకు శనివారం రాత్రి వివిధ పార్టీల నాయకులు, జిట్టా అభిమానులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఆదివారం నిర్వహించే సంతాపసభలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అన్ని పార్టీల నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : గోస్‌కొండలో కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొన్న జిట్టా అభిమానులు

నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం

ఆత్మకూరు(ఎం)లో ఎల్లయ్య కుటుంబానికి ఆర్థికసాయం అందజేస్తున్న గ్రామస్తులు

ఆత్మకూరు(ఎం),సెప్టెంబర్14 : మండల కేంద్రానికి చెందిన దుంప ఎల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడిది నిరుపేదల కుటుంబం గ్రామస్తులు వాట్సప్ గ్రూప్ ద్వారా రూ.60వేలు సేకరించి శనివారం ఎల్లయ్య కుటుంబాన్ని ఆదుకున్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జన్నాయికొడె నగేశ్, మోహన్‌రెడ్డి, మల్లేశం, యాస గోవర్ధన్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, అంజయ్య, కనకయ్య, కృష్ణ పాల్గొన్నారు.

సీతారాం ఏచూరి మృతి తీరని లోటు

సీతారాం ఏచూరి చిత్రపటంవద్ద నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

రామన్నపేట, సెప్టెంబర్14: సీపీఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం పార్టీ తీరని లోటని ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మేక అశోక్‌రెడ్డి అన్నారు. సిరిపురం గ్రామంలో శనివారం సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నాయకులు బల్గూరి అంజయ్య, బడుగు రమేశ్, అంబటి మల్లారెడ్డి, సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ భక్తి భావం పెంపొందించుకోవాలి

● ఎమ్మెల్యే వేముల వీరేశం

రామన్నపేట : నిధానపల్లిలో పూజ కార్యక్రమంలో పాల్గొన్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

ఆలేరు టౌన్: వర్తక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశ్ విగ్రహం వద్ద పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్ రెడ్డి

రామన్నపేట, సెప్టెంబర్14: ప్రతి ఒక్కరూ భక్తి భావం పెంపొందించుకోవాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మండలంలోని నిధానపల్లి గ్రామ గణపతి విగ్రహాల వద్ద శనివారం ఆయన పూజలు నిర్వహించారు.

● ఆలేరు టౌన్ : పట్టణం లోని వర్తక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహం వద్ద మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్ రెడ్డి శనివారం పూజలు నిర్వహించారు. అనంతరం కౌన్సిలర్ బేతి రాములు శాలువాతో మాజీ ఎమ్మెల్యేను సత్కరించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు పుట్ట మల్లేశ్ గౌడ్, కౌన్సిలర్ బేతి రాములు, మాజీ పట్టణాధ్యక్షుడు మొరిగాడి వెంకటేష్ గౌడ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ చింతకింది చంద్రకళ మురళి, బింగి లత, కొలుపుల హరినాథ్, బింగి రవి, పాసికంటి శ్రీనివాస్, బింగి సుధాకర్, బింగి నర్సింహులు, బేతి కృష్ణహరి, చొల్లేటి ప్రకాశ్,గందె అంజయ్య, మురారి శెట్టి రాజేశ్వర్, బేతి నర్సింహులు పాల్గొన్నారు.

అన్నప్రసాద వితరణ

భూదాన్‌పోచంపల్లి: యువజన జేఏసీ ఆధ్వర్యంలో పోచంపల్లిలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద (సప్తమ రాత్రోత్సవంలో భాగంగా) శనివారం అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఈ సందర్భంగా గణేశుడికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీ శ్రీనివాస్, వైస్ చైర్మన్ బాతుక లింగస్వామి, కౌన్సిలర్లు, యువజన జేఏసీ నాయకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

గణేశ్ మండపం వద్ద యజ్ఞం

చౌటుప్పల్ : పట్టణంలోని విద్యానగర్ కాలనీలో శనివారం రాణి రుద్రమ వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో యజ్ఞం నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. అంతకు ముందు కుంకుమార్చన చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, పోలోజు శ్రీధర్‌బాబు, తాడూరి శిరీష, వెన్‌రెడ్డి సంధ్యా,ఉజ్జిని మంజుల, కేవీబీ కృష్ణారావు పాల్గొన్నారు.

చౌటుప్ప